మరుగుదొడ్లు లేక అవస్థలు



మరుగుదొడ్లులేని ఎంపీడీఓ కార్యాలయం



మరుగుదొడ్లు లేని తహసీల్దార్ కార్యాలయం



ఎంఈఓ కార్యాలయంలో శిథిలావస్థకు చేరడంతో పాటు రన్నింగ్ వాటర్ లేక నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

- ప్రభుత్వ కార్యాలయాల్లో కానరాని మరుగుదొడ్లు
- ఇబ్బందిపడుతున్న మహిళా సిబ్బంది, కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు
- పట్టించుకోని అధికారులు

మెరకముడిదాం: మండల కేంద్రంలోని కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్లు లేక ఆయా కార్యాలయాల సిబ్బంది, కార్యాలయాలకు వివిధ పనులపై నిత్యం వచ్చే మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు మాత్రమే మరుగుదొడ్డి ఉంది. మిగిలిన సిబ్బందికి టాయిలెట్లు లేవు. ఇక్కడ పది మంది వరకూ మహిళా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. కార్యాలయంలో మరుగుదొడ్లు లేకపోవడంతో వీరంతా కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రెస్‌క్లబ్ మరుగుదొడ్లను వినియోగించాల్సి వస్తోంది.

అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో కూడా ఎంపీడీఓ, ఎంపీపీకి తప్ప మిగిలిన సిబ్బందికి మరుగుదొడ్లు లేవు. మూత్ర విసర్జనకు కార్యాలయ సిబ్బందిలో మగవారు ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది. అలాగే మండల విద్యాశాఖా కార్యాలయంలో నాలుగు మరుగుదొడ్లు ఉన్నప్పటికీ అవి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాటు రన్నింగ్ వాటర్ సదుపాయం లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. ఇక్కడ ఒక మరుగుదొడ్డి గదికి తలుపు లేదు. మిగిలిన మరుగుదొడ్ల చుట్టూ ఏపుగా తుప్పలు పెరిగిపోయాయి. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ కార్యాలయాల్లో సిబ్బంది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విధులు నిర్వర్తిస్తుంటారు. మరుగుదొడ్లు లేకపోవడంతో ఇక్కడి సిబ్బందితో పాటు కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకూ ఇబ్బందులు తప్పడం లేదు. మండల ఉన్నతాధికారులు ఉండే కార్యాలయాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే..మిగతా కార్యాలయాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.స్వచ్ఛభారత్, తదితర కార్యక్రమాల పేరిట మండల అధికారులు గ్రామాల్లో ఎప్పటికప్పుడు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ఆరుబయట మల విసర్జన చేయవద్దని, ప్రజలంతా వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని చైతన్య పరుస్తున్నారు. అయితే తమ కార్యాలయాల్లో సిబ్బందికి, అక్కడికి వచ్చే ప్రజల కోసం మరుగుదొడ్లు ఉండాలన్న సంగతి అధికారులకు తెలియదా అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

క్లుప్తంగా

సులభంగా అర్థమయ్యేలా బోధించాలి



విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈఓ విమలమ్మ

గజపతినగరం: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని ఎంఈఓ విమలమ్మ ఉపాధ్యాయులకు సూచించారు.మండల కేంద్రంలోని పొట్టావారి వీధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆమె తనిఖీలు చేశారు. పాఠశాల పరిసరాలు, విద్యార్థుల హాజరు రికార్డులు, వర్క్‌బుక్స్ పరిశీలించారు. విద్యార్థులతో ఇంగ్లిష్, తెలుగు పదాలను చదివించడంతో పాటు గణితంలో కూడికలు, తీసివేతలు చేయించి విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచించారు. ఎంఈఓ వెంట సీఆర్పీ రెడ్డి ఉన్నారు.

అంబేడ్కర్ దళిత సేవా సంఘం కన్వీనర్‌గా మోహన్‌రావు



మోహన్‌రావు

గంట్యాడ: గజపతినగరం నియోజకవర్గ అంబేడ్కర్ దళిత సేవా సంఘం కన్వీనర్‌గా చోళ్ల మోహన్‌రావు(బుజ్జి మాస్టారు) ఎన్నికయ్యారు. మండలంలోని కొఠారుబిల్లి జంక్షన్‌లో బుధవారం నిర్వహించిన సంఘ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్‌తో పాటు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా వెలగాడ గురువులు, కార్యదర్శిగా బేపల శివరామ్మూర్తి, గౌరవ అధ్యక్షుడిగా నిడిగట్టు నాగరాజు, ఉపాధ్యక్షుడిగా గాదం రాంబాబు, కోశాధికారి గా లక్కిడావు చంద్రరావు, ఉపకార్యదర్శిగా నారు రాము, కార్యవర్గ సభ్యులుగా సూర్యనారాయణ, పైడితల్లి, గంగరాజు, ముత్యాలు, దుర్గారావు ఎన్నికయ్యారు.

బొండపల్లి ఎంపీడీఓగా తులసీనాథ్



తులసీనాథ్

బొండపల్లి: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా కె.తులసీనాథ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన జి.గిరిబాల రెండు నెలల పాటు సెలవు పెట్టడంతో కార్యాలయ సూపరింటెండెం ట్‌గా పని చేస్తున్న తులసీనాథ్‌కు ఎంపీడీఓ బాధ్యతలను అప్పగిస్తూ జెడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న పెద్దలు, సచివాలయ సిబ్బంది

శృంగవరపుకోట: కొట్టాంలో సచివాలయ సిబ్బంది బుధవారం చలివేంద్రం ప్రారంభించారు.గ్రామపెద్దలు రోజుకొకరు చొప్పున మజ్జిగ పంపిణీ చేసేలా పెద్దలు,యువతను పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి సమన్వ యం చేశారు. తొలిరోజు గ్రామానికి చెందిన బొడబల్ల అప్పారావు ఆర్థిక సహాయంతో మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామపెద్దలు, వీఆర్ఓ ఎస్.చంద్రరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీల ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆస్పత్రి సిబ్బంది అంతా కలిపి 24 మంది రక్తదానం చేశారు. ఆస్పత్రి అవసరాలకు తగినంత రక్తనిల్వలు లేవని స్థానిక స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాలు, స్థానిక విద్యాసంస్థల్లో యువత రక్తదానం చేసి తద్వారా ప్రాణదాతలు కావాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీల కోరారు. శిబిరంలో పలువురు వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో జీవితాలు నాశనం

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఎంతో మంది విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని గరివిడి ఏఎస్ఐ రమణ అన్నారు. డ్రగ్స్‌తో కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై సంకల్ప రథం ద్వారా గరివిడిలోని కొండపాలెం ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను వివరిస్తూ రూపొందించిన లఘుచిత్రాలను ప్రదర్శించారు. మత్తుపదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఏఎస్ఐ సూచించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనకలిగి ఉండాలని చెప్పారు.

కష్టపడితే ఉజ్వల భవిష్యత్



క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం చంద్రశేఖర్‌కుమార్

చీపురుపల్లి: కష్టపడి చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని స్థాని క బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.చంద్రశేఖర్‌కుమార్ సూచించారు. బుధవారం ఆ పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ కళాశాల చదువుల్లో చెడుతిరుగుళ్లు, వ్యసనాలకు అలవాటు పడకుండా శ్రద్ధగా చదువుకోవాలని, మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంటుందని చెప్పారు. ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వ ర్యంలో ఎన్‌సీసీ విద్యార్థులకు క్రికెట్,వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లలపై వివక్ష తగదు



శృంగవరపుకోట: ఎస్.కోటలో ర్యాలీ చేస్తున్న ఎంఈఓలు, భవిత సిబ్బంది



మెరకముడిదాం: భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలతో ఎంఈఓ-2 ధర్మశ్రీను

శృంగవరపుకోట: ఆటిజాన్ని అర్థం చేసుకుని ప్రత్యేక అవసరాల పిల్లలను దగ్గరకు తీసుకోవాలని, వారిపై కోపగించుకోవడం, వివక్ష చూపడం సరైన విధానం కాదని ఎంఈఓ బి.నర్సింగరావు అన్నారు. ప్రపంచ ఆటిజం డే సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లల తల్లిదండ్రులతో బుధవారం సమావేశం నిర్వహించి ఆటిజంపై అవగాహన కల్పించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఆటిజం సమస్య బుద్ధి మాంద్యం కాదని, మానసిక వైకల్యం అని చెప్పలేమని, ప్రతీ 68 మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటోందని చెప్పారు. బాధితుల్లో బాలురే అధికంగా ఉంటున్నారని, రెండేళ్లలోగా సమస్యను గుర్తిస్తే సులభంగా బయటపడే అవకాశం ఉందన్నా రు. ఈసమస్య నుంచి పిల్లలని బయటికి తెచ్చేందుకు మందులు లేవని, రకరకాల థెరపీలతోనే చికిత్స ఇచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం ర్యాలీ చేశారు. ఎంఈఓ-2 బి.జి.లక్ష్మి, ఐఈడీఎస్ఎస్ ఆర్.శ్రీనివాసరావు, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వై.శ్రావణి, ఐఈఆర్‌పీ బి.లీలాకృష్ణ, ఆర్.శ్రీకన్య పాల్గొన్నారు.

మెరకముడిదాంలో

మెరకముడిదాం: స్థానిక ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆటిజం డే నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ-2 ధర్మశ్రీను మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలకు సోషల్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎక్కువగా నేర్పించాలన్నారు. హెచ్‌ఎం ఏ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తరగతులు ప్రారంభం



విద్యార్థినులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ నర్సింగరావు

శృంగవరపుకోట: ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థినులకు బుధవారం తరగతులు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఎంఈఓ బి.నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగించుకుని బాగా చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ప్రభుత్వం ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు అందిస్తోందని, మధ్యాహ్నభోజన సదుపాయం కల్పిస్తోందని చెప్పారు. హెచ్‌ఎం బి.ఉమామహేశ్వరరావు ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



చీపురుపల్లిరూరల్(గరివిడి): మాట్లాడుతున్న వెలుగు డీపీఎం సీతారామయ్య



కొత్తవలస: అవగాహన కల్పిస్తున్న ఈఓపీఆర్డీ శ్రీదేవి



చీపురుపల్లి: వీఓఏలకు సూచనలు చేస్తున్న ఏజీఎం ఉమామహేశ్వరరావు

చీపురుపల్లిరూరల్(గరివిడి)/చీపురుపల్లి: డ్వాక్రా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వీఓఏలు, ఎన్యూమరేటర్లు పని చేయాలని వెలుగు డీపీఎం జి.సీతారామయ్య, స్త్రీనిధి ఏజీఎం ఏ.ఉమామహేశ్వరరావు సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు వార్షిక రుణాలు అందించడం, ఆ నిధులతో జీవనోపాధి ప్రణాళికలు సిద్ధం చేసుకునే విధానాలపై వీఓఏలు, ఎన్యూమరేటర్లకు మూడురోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులను గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు డీపీఎం సీతారామయ్య , చీపురుపల్లి మండల సమాఖ్య కార్యాలయంలో స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంఘాల్లోని ప్రతీ సభ్యురాలు, వారి కుటుంబ అవసరాలు, జీవనోపాధి, ఆదాయ అభివృద్ధి కోసం 2025-26 ఆర్థిక సంవత్సరంలో కావాల్సిన పెట్టుబడి, రుణాలు పొందడం, డబ్బులను సక్రమంగా వినియోగించే విధానాలు, రుణాల చెల్లింపులపై అవగాహన కల్పించారు. ఏపీఎంలు పి.నారాయణరావు, ఎస్.అప్పలనాయుడు. వెలుగు సీసీలు సత్యనారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్.కోట, కొత్తవలస మండలాల్లో..

లక్కవరపుకోట/కొత్తవలస: వార్షిక రుణాలు, జీవనోపాధుల ప్రణాళికల తయారీపై డ్వాక్రా సంఘాల వీఓఏలకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు ఎల్.కోట, కొత్తవలస మండల కేంద్రాల్లోని వెలుగు కార్యాలయాల్లో బుధవారం ప్రారంభమయ్యాయి.రోజుకు 12 గ్రామాల వీఓఏలకు శిక్షణ ఇవ్వను న్నట్లు వెలుగు ఏపీఎంలు శ్రీనివాసరావు,ఉమామహేశ్వరరావు తెలిపారు. కొత్తవలసలో ఈఓపీఆర్డీ శ్రీదేవి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు అందించే రుణాలు,వాటిని జీవనోపాధులకు వినియోగించుకునే విధానాలను వివరించారు. ఆయా మండలాల మండల సమాఖ్య అధ్యక్షులు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

శృంగవరపుకోట: పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న సిమెంట్ రో డ్లు, డ్రైన్ పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు బుధవారం భూమిపూజ చేశారు.పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. వైస్ ఎంపీపీ సుధారాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నేత్ర వైద్యశిబిరం

కొత్తవలస: స్థానిక వైజాగ్ ఆప్టికల్స్(కళ్లద్దాల షాపు) వద్ద శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. ఆప్తాలమిక్ దివ్య ప్రశాంతి శిబిరంలో 58 మందికి నేత్రపరీక్షలు చేసి, 27 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. వీరి కి శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి మందులు, కళ్లద్దాలు అందిస్తామని క్యాంప్ కో-ఆర్డినేటర్ అశ్విన్‌కుమార్ తెలిపారు.

ఉపకార వేతనాలకు ఎంపిక



ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణ

గజపతినగరం: మహిళా సాధికారతలో భాగంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి చారిటబుల్ ట్రస్ట్ అందించే మెరిట్ స్కాలర్‌షిప్‌లకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది విద్యార్థినులు ఎంపికయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ రావాడ సత్యనారాయణ బుధవారం తెలిపారు. విజయనగరం రైల్వే స్టేషన్ రోడ్‌లోని పోర్ట్ సిటీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితీవిజయలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థినులు ఉపకారవేతనాలు అందుకున్నారని చెప్పారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు అభినందించారు.

పాఠశాల సందర్శన



విద్యార్థులు విద్యాసామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: ఆతవ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ బాలభాస్కరరావు బుధవారం సంద ర్శించారు. విద్యార్థులతో చతుర్విధ ప్రకియలు చేయించి గణితం, ఆంగ్లం, తెలుగు పదాలను బోర్డుపై రాయించారు. విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించి దస్తూరి మెరుగుపర్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కిచెన్ గార్డెన్, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

శృంగవరపుకోట: ఉగాది సందర్భంగా స్థానిక ఎఫ్‌ఆర్‌సీలో ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలోని క్రీడాకారులకు రెండురోజుల పాటు నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలో విజేతలకు అతిథులు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు, డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, ఏ.రమేష్ బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. సబ్‌జూనియర్స్ విభాగంలో పి.దన్వీర్, బి.మోక్షిత, జూని యర్స్ విభాగంలో పి.నేహ,ఎల్.మౌనిష్, మినీ జూనియర్స్‌లో సీహెచ్.లేఖ్య, పి.జస్మిత, సీనియర్స్ సింగిల్స్‌లో పి.భార్గవ్‌సూర్య, సీహెచ్.సూరజ్ ప్రీతమ్, డబుల్స్‌లో పి.భార్గవ్‌సూర్య-ఎస్.పాల్‌సుధాకర్, సీహెచ్.సూరజ్‌ప్రీతమ్-జె.కుశాల్‌ల జోడీ విజేతలుగా నిలిచా రు. చీఫ్‌కోచ్ పి.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు

విత్తన గుళికల తయారీపై అవగాహన

విత్తన గుళికల దినోత్సవాన్ని పురస్కరించుకుని బోడసింగిపేటలో రైతులు, డ్వాక్రా సంఘాల సభ్యులకు విత్తన గుళికల తయారీపై ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బుధవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసా య ఆర్‌టీఎల్ ప్రకాష్, ఆర్‌టీఓ హేమసుందర్ మాట్లాడుతూ విత్తనాలను మట్టిలో కలిపి గుళికలుగా తయారు చేసుకుని పొలాల్లో చల్లడం ద్వారా మొలకశాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. వేసవిలో ఈ విధానం అవలంభించాలని రైతులకు సూచించారు. పెసర,మినప, మొక్కజొన్న వంటి పంట లను సాగుచేసే వారు విత్తన గుళికలు వేయాలని సూచించారు. ఇలా వేయడం ద్వారా విత్తనాలకు పక్షులు, పురుగుల నుంచి రక్షణతో పాటు చీడపీడలు సోకవని, కొద్దిపాటి వర్షానికి, నీటి తడులకే మొలకెత్తుతా యన్నారు. విత్తన గుళికల తయారీలో ఘనజీవామృతాన్ని వినియోగించడం వల్ల భూసారాన్ని కాపాడుకో వచ్చని చెప్పారు. జేఆర్పీ మెర్సీ, ప్రకృతి వ్యవసాయ ఎంటీఎంలు పాల్గొన్నారు. - బొండపల్లి



కొత్త చిగురు





కొత్తవలస మండలంలోని అరకు-విశాఖపట్నం జాతీయ రహదారిలో నిమ్మలపాలెం వంతెన వద్ద సరిగ్గా నెల రోజుల క్రితం ఆకులన్నీ రాలిపోయి మోడుబారినట్లు కనిపించిన రావిచెట్టు.. వసంత రుతువు రావడంతో నేడు కొత్తచిగుళ్లతో పచ్చదనం సంతరించుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే వారిలో కొందరు ఎండ తీవ్రతకు కాసేపు ఈ చెట్టుకింద సేద తీరుతూ ఉంటారు. తెలుగు సంవత్సరం చివరిలో పూర్తిగా ఆకులను రాల్చడం మళ్లీ వసంత రుతువులో కొత్త ఆకులు రావడం రావి చెట్టు ప్రత్యేకత అని పెద్దలు చెబుతున్నారు. - కొత్తవలస

'ఎకో' క్లబ్ విద్యార్థులకు నేచర్ క్యాంప్

ఏపీఎన్‌జీసీ అమలు చేస్తున్న పర్యావరణ విద్య సౌజన్యంతో ఎస్.కోట మండలంలోని ఎనిమిది ప్రభుత్వ, రెండు ప్రైవేటు పాఠశాలల్లోని ఎకో క్లబ్‌కు చెందిన 40 మంది విద్యార్థులను బుధవారం నేచర్ క్యాంప్‌నకు తీసుకెళ్లారు. విద్యార్థులను పుణ్యగిరి అటవీప్రాంతానికి తీసుకెళ్లి అక్కడి ఔషధ, తదితర మొక్కల ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు వివరించారు. పర్యావరణ పరిరక్షణకు పాటు పడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణంపై క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా ఎన్‌జీసీ కో-ఆర్డినేటర్ బి.వేణుగోపాలరావు, సీనియర్ ఉపాధ్యాయులు ఐ.అశోక్‌రాజు, వి.సత్యారావు, ఏ.శ్రీనివాసరావు, పి.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. - శృంగవరపుకోట



ఓటరు నమోదును సక్రమంగా నిర్వహించాలి



వేపాడ: మాట్లాడుతున్న ఎస్.కోట నియోజకవర్గ ఎన్నికల అధికారి మురళి



చీపురుపల్లి: బీఎల్‌ఓలకు సూచనలు చేస్తున్న ఆర్డీఓ సత్యవాణి

చీపురుపల్లి: ఓటర్ల నమోదు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ఆర్డీఓ జి.వి.సత్యవాణి బీఎల్‌ఓలకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చీపురుపల్లి, మెరకముడిదాం మండలాల బీఎల్‌ఓలతో బుధవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన వారందరితో ఓటు హక్కుకోసం దరఖాస్తు చేయించాలని సూచించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలస వెళ్లిపోయిన వారి వివరాలను ఓటర్ల జాబితాలో తొలగించాలని ఆదేశించారు. చీపురు పల్లి, మెరకముడిదాం తహసీల్దార్‌లు ఎస్.రాజారావు, అజూ రఫీజాన్, ఎన్నికల డీటీ ఎం.హర్షవ ర్ధిని తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే చర్యలు తప్పవు

వేపాడ: ఓటర్ల నమోదు, తొలగింపులు, మార్పుల విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి తప్పులు చేస్తే చర్యలు తప్పవని ఎస్.కోట నియోజకవర్గ ఎన్నికల అధికారి మురళి బీఎల్‌ఓలను హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని బీఎల్‌ఓలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య విధానాలు పాటించాలని సూచించారు. ప్రతీ ఓటరుకు సంబంధించిన డోర్ నంబర్‌ను విధిగా జాబితాలో నమోదు చేయాలని, రెండు చోట్ల ఓటు హక్కు ఉన్న వారిని గుర్తించి, ఆ ఓటరు అభీష్టం మేరకు ఒకచోట పేరు ఉంచి, వేరొక చోట తొలగించాలని చెప్పారు.ఫారం 6,7,8లను క్షుణ్ణంగా పరిశీలించి ఓటు నమోదు, సవరణ, చేర్పులు, మార్పులు చేయాలన్నారు.డీటీ సన్యాసినాయుడు, ఆర్ఐ రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.